REGD. NO. M. 3152. ప్రతి 3 అణాలు ESTD. 1930

# జమీన్ రైతు

సంపుటి — 23
సంచిక — 16
★
20—4—51
శుక్రవారం

మేనేజింగ్ ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. * నెల్లూరు * సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# 'ప్రజాపార్టీ' నిర్మాణంతో ఆంధ్ర కాంగ్రెస్ ఏకవర్గ పక్షమైంది

ఆంధ్రరాజకీయాలలో ఊహింపని విన్నూత్న ఘట్టం ప్రారంభమయింది ఆచార్య రంగా, ఆంధ్రకేసరి ప్రకాశంగార్లు అనుచరసమేతంగా కాంగ్రెసునుండి వైదొలగి, ప్రజాపార్టీ పేరుతో కొత్త రాజకీయపక్షం ప్రారంభించడంతో. కొత్తఘట్టం ప్రారంభించారనడమే కాక రాజకీయాల ధోరణిలోనే ప్రముఖ్యమైన మార్పురావడానికి ప్రారంభమైనదనే చెప్పుకోవాలి.

ఆంధ్రరాజకీయాలను సూక్ష్మదృష్టితో పరిశీలిస్తున్నవారికి రంగాగారు గెలిచినా, ఓడినా ఈ అధ్యాయం ఏనాడైనా ప్రారంభంకాగలదని ఊహామాత్రంగా తెలిసిన విషయమేనయినా, ఇంత త్వరలోనే సంభవించగలదని ఎవరూ అనుకోలేదు.

అయితే ఈనాడు మంచికైనా, చెడ్డకైనా ఆంధ్రరాజకీయాలలో ముఖ్యపాత్రనిర్వహించగల ప్రజాపార్టీ (మిగతా రాజకీయపార్టీలన్నిటికంటె) అనే సంగతి సుస్పష్టం, నిర్వివాదం.

"ప్రజాపార్టీ" నిర్మాణంతో ఆంధ్రదేశంలో కాంగ్రెసు ఏకపక్ష సంస్థ అయిపోయింది. సంజీవరెడ్డి, కళాగార్లు ఎన్ని ప్రకటనలుచేసినా చివరకు వారివర్గం పెత్తనంలో వుండే వారు మినహాయిస్తే యింకా ఎందరు వుండగలరనేది ప్రశ్నార్థకమైంది. మంత్రివర్గీయులుగా సంజీవరెడ్డిగారి ఎన్నికలలో చలామణి అయిన 87 గురులోకూడా కొందరు తటస్థవైఖరి నవలంభించగల అవకాశాలు. వున్నాయి. అంటే నేటి రాష్ట్ర కాంగ్రెసుతో సహకారం జరుపుటకు సిద్ధం కారన్నమాట. రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికలో సంజీవరెడ్డిగారికి ఓటు చేయడంద్వారా కాంగ్రెసునే ఏకపక్ష సంస్థగా చేస్తున్నామని వారు అనుకోకపోవడమే దీనికి కారణం. మంత్రివర్గీయులను బలపర్చడం ద్వారా పద్యఃఫలితాలను పొందడమే కాక ముమ్ముందు పదవులు పంపకాలలో వంతులను పొందవచ్చునుకూడా అనుకున్నారు.

రంగాగారిని బలపర్చిన వారిలోకూడా భవిష్యత్తునుగూర్చి ఆలోచించనివారు వున్నారు.

నిఖార్సయిన మంత్రివర్గీయులకు ప్రజాపార్టీ నిర్మాణంతో కలకదుర్కొన్నట్టయింది; మనకెదురు ఎవరూలేదని సంతోషించారు. నిఖార్సయిన రంగా ప్రకాశం వర్గీయులకు కాంగ్రెసులోనేవుండి మంత్రివర్గీయులతో నిత్యమూ ఘర్షణపడేకంటే యిదే మేలనిపించింది. పోతే పైచెప్పినట్టు రెండువర్గాలను బలపరుస్తూ వచ్చిన మధ్యస్థులకు పచ్చి వెలగకాయ గొంతున పడ్డట్టయింది. వీరందరూ కాంగ్రెసులోనేవుండి తమ తమఆశలనుతృప్తిపరచుకోనెందుకు ప్రయత్నించేట్టు కనపడుతుంది.

ఈవిధంగా జరిగితే రాష్ట్రకాంగ్రెసు సభ్యులు సుమారు 110-120 వరకు వుండగలరు.

వీరిలో పశ్చిమ కృష్ణాజిల్లా సభ్యులుకూడా వున్నారు. వీరందరూ ప్రకాశంగారి అనుచరవర్గంలోవారేఅయినా కాంగ్రెసునుండి వైదొలగుటకు ఇష్టపడలేదు. కారణం, పశ్చిమకృష్ణాజిల్లాలో మంత్రివర్గీయుల ప్రాబల్యమేలేదు. గ్రామ పంచాయితీలు, తాలూకా కమిటీలతో సహా పశ్చిమకృష్ణాజిల్లా పూర్వపు రాష్ట్ర కాంగ్రెసువర్గం పెత్తనంలోనేవుంది. మిగతా జిల్లాలన్నిటికీ భిన్నమయిన పరిస్థితియిది. మిగతజిల్లాలలో యిటు తాలూకాసంఘాల్లోనో, అటు జిల్లాసంఘాల్లోనో మంత్రివర్గీయుల పెత్తనము వుంటూవచ్చింది. అందుచేతనే మిగతా జిల్లాలసభ్యులు రాజీనామా నీయడానికే నిర్ణయించుకున్నారు. విభిన్న పరిస్థితులలో విభిన్న విధానం అవలంభించవలసిన అవసరమున్నదికదా! పిడుగుకు, బియ్యానికి ఒకటేమంత్రమా? అంతేగాక రంగా, ప్రకాశంగార్లు ఎన్నికయిన 24 గంటలలో కాంగ్రెసునుండి వైదొలగుటకు నిశ్చయించడం తప్పని వారి వ్యక్తిగతభావనకూడా. అందుకే పశ్చిమకృష్ణజిల్లా నాయకులు ప్రత్యేకవిధానము అవలంభించారు—వారి సానుభూతి, అంతర్యము ప్రజాపార్టీ నాయకులవైపునవేవున్నా.

అసలు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికయిన తర్వాత రంగా, ప్రకాశంగార్లు వారి అనుచరవర్గంతో కాశేశ్వరరావుగారింట్లో సమావేశమయినపుడు తర్వాత ఏమిచేయాలనే విషయంపై మూడురకాల అభిప్రాయాలు ప్రకటించబడ్డాయి. మొదటిది కాంగ్రెసులోనే వుంటూ బలం వృద్ధిచేసుకొని, సమయం వచ్చినప్పుడు మంత్రివర్గీయులపై దెబ్బతీయడం; రెండవది కోర్టులకుపోయి తగాదాలాడుకోవడం; మూడవది కాంగ్రెసునుంచి వైదొలగడం, కొత్తపార్టీని నిర్మించుకోవడం. చివరకు కొత్తపార్టీ నిర్మాణానికే నిర్ణయించుకోవడం జరిగిన సంగతి "జమీన్ రైతు" పాఠకులకు తెల్పినదే.

—తరువాత 16 వ పేజీలో

## 'ప్రజాపార్టీ' స్థాపనకు తెల్పబడ్డ కారణాలు

★ ★ ★

- అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గం మంత్రివర్గంపట్ల పక్షపాతంవహించి, 26 స్థానాలకు ఎన్నికలు జరగకుండా నిల్చిపోయివుండినా, ఏప్రెల్ 11 న రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష, కార్యవర్గ ఎన్నికలు జరగాలని పట్టుబట్టినందువల్ల-
- ఈ సందర్భంలో అ. భా. కాం. ప్రతినిధి పాటిల్ సిఫార్సును, కార్యవర్గ సభ్యుడు రంగాగారి అధిక్షేపణను కార్యవర్గం నిర్లక్ష్యంచేసినందువల్ల-
- మంత్రివర్గపక్షంవారు ప్రభుత్వాధికారమును, కాంగ్రెస్ కార్యవర్గ ఆజ్ఞలను స్వప్రయోజన సిద్ధికై వుపయోగించుకొని రాష్ట్ర కాంగ్రెస్‌నుకూడా వారు పాదాక్రాంతం చేసుకొన్నందువల్ల-
- మంత్రివర్గంవారి దుశ్చర్యలనుండి ప్రజలను కాపాడడానికి అవకాశంలేనందువల్ల, లోగడ మంత్రివర్గంపైగావించిన ఫిర్యాదులపట్ల కార్యవర్గంవా రవలంభించిన విధానంవల్ల, యీ రాష్ట్రప్రజలకు కాంగ్రెస్‌పై విశ్వాసంపోయినందువల్ల-
- కాంగ్రెసు ప్రభుత్వాలనుగాని, శాసనసభా కాంగ్రెసు పక్షాన్నిగాని విమర్శించగూడదని కాంగ్రెసు కార్యవర్గం నియంతృత్వా విరుద్ధమైన ఒకనిషేధాజ్ఞ చేయుటవల్ల—

కాంగ్రెస్‌లోనే అంతర్భాగంగావుండి ప్రతిఘటించుట సాధ్యపడదు కాబట్టి 'ప్రజాపార్టీ' ని స్థాపిస్తున్నామని ప్రకటించారు.

## తెన్నేటి రాజీనామా



మద్రాసు శాసనసభ్యత్వానికి, విశాఖపట్టణం మునిసిపల్ ఛేర్ మెన్ పదవికి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు రాజీనామాయిచ్చి 'ప్రజాపార్టీ'లో చేరారు. పార్టీకొరకు యింతత్యాగంచేసిన వ్యక్తులలో యీయనే ప్రథముడౌతాడు.

## పూర్తిగా రాష్ట్రకాంగ్రెస్ చేతిలోవున్న పశ్చిమ కృష్ణ సభ్యులెవ్వరూ రాజీనామా ఇవ్వలేదు


## మేనేజరు కావలెను

పూటుకూరు శ్రీ వీరాంజనేయ మైకామైనులో మేనేజిమెంటు చేయుటకు ఆ విషయములు తెలిసిన సమర్థతగల మేనేజరు కావలెను. జీతము నెలకు రు 50/- మొదలు 250/- ల వరకు సమర్థతనుబట్టి యివ్వబడును. కావలసినవారు 30-4-1951 తేదిలోపల క్రింది అడ్రసుకు అప్లికేషను పంపుకొనవలెను. వివరములకు ప్రొప్రయిటరుతో మాట్లాడవలెను.

పట్నం వీరాస్వామి బ్రదర్సు అండ్ సన్సు,
చిన్నబజారు — నెల్లూరు.

# గిల్గిట్‌లో అమెరికా సైనికస్థావరాలు...

## అమెరికా, పాకిస్థాన్ రహస్యఒప్పందం



# రష్యా సాగిస్తున్న శాంతిప్రచారానికి-శాంతియెడలగల అభిమానంకంటే, యుద్ధమంటే వున్న తయారులోపమే ముఖ్యకారణం!

# దేశదేశాలలో రష్యాగూఢచారి చర్యలు

## బెవిన్ స్మృతి



## లోకాలలోకనం

## వివరగిన విషయాలు

# మెకార్థర్ బర్తరఫ్ అయినాడు-కానీ యుద్ధంమాత్రం బర్తరఫ్ కాదు!



# ఆంధ్ర రాజకీయాలు

[మొదటి పేజీ కొరవ]

ఈ విధంగా కాంగ్రెసు ఏకపక్ష సంస్థ అయిపోయింది. ఇన్నాళ్లా కాంగ్రెసుకు నైతిక బలమును కల్పిస్తున్న ప్రకాశం, రంగాగార్లు వైదొలిగారు. 170 మంది సభ్యులలో సుమారు 50 మందిపైగా వెళ్లిపోయారు. మరికొందరు నేడో, రేపో పోతున్నారు.! కళా సంజీవరెడ్డి గార్లు రాజీనామాపెట్టిన సభ్యులను తమ నిర్ణయమును పునరాలోచించవలసినదిగా చేసిన ప్రకటనలు కాక, తమచేతికి ఆ సభ్యుల లిష్టు చేరగానే ముఖా ముఖిగా కలుసుకొనికూడా రాజీనామాలను ఉపసంహరించుకోవలసినదిగా కోరబోతున్నారట.

ఎందుకంటే ప్రకాశంగారు యీ విధమైన నిర్ణయము తీసుకోడానికి ఎన్నాళ్లనుండో సిద్ధంగావున్నా, రంగాగారు కూడా "సహేంద్ర తక్షకాయస్వాహా" అని ప్రకాశంగారితో పోవడానికి నిర్ణయించుకోగలరని కలలోకూడా వూహించని విషయం. గత మూడు నాలుగు సంవత్సరాలుగా ప్రకాశం అవలంబిస్తున్న విధానం కాంగ్రెసు అధిష్టానవర్గమును అడుగడుగునకు బహిరంగ ధిక్కారము చేయుటే. నేడు రంగాగారితోసహా కాంగ్రెసునుండి బయటికి వెళ్లుటకు నిర్ణయించుకోవడం, చివరిమెట్టు. రేపు అసెంబ్లీలో ప్రతిపక్షుల స్థానంలో కూర్చోవడం, మద్రాసు అసెంబ్లీ పార్టీపై హైకోర్టులో దావా వేయడం తర్వాత కార్యక్రమాలయినా ఆశ్చర్యపడవలసినదేమీవుండదు.

మంత్రివర్గీయుల నాయకులాశించిన దేమిటంటే ప్రకాశం రంగాగార్లు కాంగ్రెసులోనే వుండి పోరాటం సాగించగలరని, కనీసం ప్రకాశంగారు వుండకపోయినా, రంగాగారయినా కొన్ని సంవత్సరాలైన ప్రత్యర్థి నాయకుడుగా వుండగలరని అనుకుంటూవచ్చారు. నేటి నిర్ణయం,కథను అడ్డంగా తిప్పింది.

అందుకే కార్యవర్గపు ఎన్నికలు ఒక పక్షం రోజులు వాయిదా వేసారు. ఆంధ్రకాంగ్రెసు చరిత్రలో యీవిధంగా జరగడంయిదే మొదటిసారి. మద్రాసులో 29 న యీ ఎన్నికలు జరగబోతాయంటున్నారు.

కార్యవర్గపు ఎన్నికల విషయంలో మంత్రివర్గీయులలో విభేదములున్నాయనే వార్తబహిరంగ ప్రచారంలోవుంది. రంగా, ప్రకాశంగార్ల వర్గములున్నంతకాలం వారి వ్యతిరేకత ఆధారంగా నిర్మించుకువచ్చిన వర్గంలో వారి నిర్గమనంతో విభేదాలు కలగడంలో వింతలేదు.

ఎన్నికలపూర్వం అల్లూరి సత్యనారాయణ రాజు కార్యదర్శి అనుకున్నారట. ఇప్పుడు బ్రహ్మయ్యగారికి యియ్యాలని కొందరు పట్టుబడుతున్నారట. ఈవిధంగానే కార్యవర్గ సభ్యులుగా ఏజిల్లానుండి ఎవరుండాలనే విషయంలో రెండు, మూడు పేర్లు వినవస్తున్నాయట. ప్రజాపార్టీ విడిపోయినందువేత మిగిలిపోయిన రంగా, ప్రకాశంగార్ల అనుచరులకు కూడా స్థానములు యియ్యాలనుకుంటున్నారట, వీటికి పంపకాలు కుదరడంలేదు.

ఇవన్నీ యిలాగవుండగా మద్రాసురాష్ట్రమంతటా ఒకేవిధానమును రాబోయే ఎన్నికలలో అభ్యర్థులను నిలబెట్టడంలో అవలంబించేందుకు నాదార్-సంజీవరెడ్డిగార్లు చర్చించబోతున్నారట.

## కాంగ్రెస్‌నుండి మరొక నాయకుని నిష్క్రమణ

రాజస్థాన్ మాజీ ప్రధానమంత్రి పండిత హీరలాల్ శాస్త్రి త్వరలోనే కాంగ్రెస్‌నుండి నిష్క్రమించి, ప్రత్యేక పార్టీని పెట్టి ఎన్నికలలో పోటీచేస్తాడట. కాంగ్రెస్‌లోని ముఠా రాజకీయాలలో- అగ్రనాయకుల అనుగ్రహానికి పాత్రుడుకాలేక పదవీచ్యుతుడైన ప్రజానాయకుడీయన! వీరంతా కాంగ్రెస్‌ను వదలిపెట్టకముందే ఏదైనా నిర్మాణాత్మకమైన మార్గమాలోచిస్తారా నెహ్రూ పండితుడు?

బలమయిన కాంగ్రెసు వ్యతిరేకపక్షంగా ఎన్నికలలో పోటీచేయుటే వుద్దేశంకనుక ప్రజాపార్టీ నాయకులు రంగాగారు రెండోవైపు ఓమండూరు రామస్వామిరెడ్డియారుతోనూ, ఆదిత్యన్‌తోనూ సంప్రదింపులు జరిపి, తమిళనాడులోకూడా ప్రజాపార్టీ పద్ధతుల్లో ఒక పార్టీ నిర్మాణంగూర్చి చర్చజరుపుతున్నారు.

కాంగ్రెసు మంత్రివర్గముల అవకతవకలు, లోపాలు వ్యతిరేకపక్షము బలపడుటకు తోడ్పడుతాయా అనేది భవిష్యత్తులో తేలవలసినది. కాని కాంగ్రెసు వ్యతిరేకపక్షమునకు బలమైన నాయకత్వమాత్రం లభించింది.

—మా విజయవాడ విలేకరి

● పుల్లబూడెంగూరి గ్రామంలో, శ్రీ వల్లీల రామస్వాములవారి రథోత్సవం సందర్భములో, రథంకూలి యిద్దరు మరణించారట. స్వాములవారికిలో సత్యంపోయింది కాబోలు!

● వచ్చే సాధారణఎన్నికలలో కాంగ్రెస్ సుసంఘటితంగా పాల్గొనేందుకు కార్యక్రమాన్నేర్పరచుటకు అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ అధ్యక్షులతో ఒకసంఘం ఏర్పరచబడుతుందట

## రైతు పంచాంగం

### దేశస్థితి

1951 మార్చి 26 తేదినుండి, 1952 ఏప్రిల్ వరకు గురు, శని, సమసప్తకమున వుండుచు ద్విస్వభావరాసుల యందుండుటవలన, దేశీయ సంస్థలు, మార్పు, రాజకీయ అలజడి, యుద్ధభీతి భయంకరమైన ప్రమాదములుకలిగి, గురువు మీనరాశిన, తృతీయ త్రైకోణమున సంచరించు సమయమున, సుకరమైన పరిపాలన, సుభిక్షకాంతులు కలుగగలవు.

### కార్తె

ఏప్రిల్ 27 తేదీ భరణికార్తెప్రవేశం

### ఉదయాస్తమయములు

ఏప్రిల్ 20 తేదీమొదలు 30 తేదీవరకు ఉ॥ గం॥ 5-4 ని, అ గం॥ 6-12 ని ల.

### ఏప్రెల్ తిధులు

| | | | | |
|---|---|---|---|---|
| 21 | శని | పూర్ణిమ | తె | 3.12 గం॥ ల |
| 22 | ఆది | కృష్ణపాడ్యమి | రా | 1.41 గం॥ ల |
| 23 | సోమ | విదియ | ,, | 11.12 గం॥ ల |
| 24 | మంగళ | తదియ | ,, | 8.48 గం॥ ల |
| 25 | బుధ | చవితి | ,, | 6.15 గం॥ ల |
| 26 | గురు | పంచమి | ప | 3.39 గం॥ ల |
| 27 | శుక్ర | షష్టి | ,, | 1. 6 గం॥ ల |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి


నెల్లూరు టౌనుహాలులో

6—5—51 ఆదివారం సా॥ 7 గం॥కు

ప్రఖ్యాత సంగీత దర్శకుడు

**శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు**

గారి, వారి స్వంత ఆర్కెస్ట్రాతో

**సంగీతం**

* బలేబలే పాటలు
* భేషైన ట్యూనులు
* మధ్యమధ్య డ్యాన్సులు
* అందుబాటు రేట్లు

ఘంటసాలవారి పాటలు విననివారు లేరు — వారిని స్వయముగా చూచి, వారి మధురకంఠాన్ని వినే అవకాశము జారవిడువకండి ॥

పాతాళభైరవి - సంసారం - గుణసుందరికథ - నిర్దోషి మొదలైన చిత్రాలలోని పాటలుగూడా పాడుదురు



## భూమి కవులు - ఏలం ప్రకటన

కోవూరు తాలూకా జన్నవాడ గ్రామంలో వేంచేసియుండు శ్రీ మల్లికార్జునస్వామి, కామాక్షితాయి దేవస్థానమునకు సొక్కు అనుభవములగల ఈ క్రింద వివరించిన భూములను, ఆయా తేదులలో - ఆయా గ్రామములయందు 1361 ఫసలి మొ॥ 1365 వరకు కవులుకు యిచ్చుటకు ట్రిస్టీలవల్ల బహిరంగముగ కవుల ఏలం జరుపబడును.

| గ్రామం | భూమి | విస్తీర్ణం | ఏలం తేది | జరుగుట |
|---|---|---|---|---|
| పెనుబల్లి-రెడ్డిమాన్యం | మాగాణి | 1—35 | 30-4-51 | జన్నవాడలో |
| ,, | తోట | 0—50 | ,, | ,, |
| ,, | బీడు | 0—05 | ,, | ,, |
| సంక్రాంతిభూమి కాళయకాగొల్లు | మాగాణి | 0—69 | ,, | ,, |
| ఏల్లమీద భూమి | తోట | 1—00 | 1-5-51 | మినగల్లులో |
| ములుమూడి | మాగాణి | 1—85 | 2-5-51 | ములుమూడిలో |
| మరిపాడు | ,, | 0—86 | 4-5-51 | మరిపాడులో |

13-4-51, జన్నవాడ } —మేనకూరు బలరామారెడ్డి - మేనేజింగ్‌ట్రస్టి.



పాత్రుడుగారి **బాలసంజీవిని** (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్సు.

11, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు.

[illegible] బ్రాంచి : 7, [illegible] - [illegible].

తిరుమలపల్లి బ్రాంచి : 15, [illegible] - [illegible]. P. O

— అన్ని మందులషాపులలోను దొరుకును —


Printer & Publisher :- N. Sreeramamurty, Zamin Ryot Power Press, 170, Tipparajuvari St. nellor